సీఎంను కలిసిన కాంగ్రెస్ నేత

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పందుల వెంకట్‌గౌడ్ గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ.. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుకగా ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు.

– ఆర్కేపురం, మార్చి 28

ఎమ్మెల్యే చొరవతో నీటి సమస్య పరిష్కారం

కాచిగూడ, మార్చి 28 : వేసవిలో కాలనీలలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చర్యలు తీసుకుంటున్నట్లు గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు సంతోష్ అన్నారు. గోల్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కొన్ని రోజులుగా చేతిపంపులు పాడవటంతో బస్తీ ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే సొంత ఖర్చుతో వెంటనే చేతి పంపుకు మరమత్తులు చేయించి, అందుబాటులోకి తీసుకువచ్చారు.

నిరుపయోగంగా మినీ స్టేడియం ..!

- తలుపులు, కిటికీలు మాయం
- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన వైనం ..
- పట్టించుకోని అధికారులు

నిరుపయోగంగా ఉన్న స్టేడియం

స్టేడియంలో పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కలు

కందుకూరు మార్చి 28 : అధికారుల నిర్లక్ష్యంతో లక్షల వ్యయంతో నిర్మించిన మినీ స్టేడియం నేడు నిరుపయోగంగా మారడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. కందుకూరు మండల కేంద్రంలో 2008లో దాదాపు రూ.46లక్షలతో మినీ స్టేడి యం నిర్మించారు. అయితే.. అధికారులు దాని నిర్వహణను పట్టించుకోకపోవడంతో పాటు క్రీడా పోటీలు కూడా నిర్వహించడంలేదు. దీంతో కిటికీలు, తలుపులు, విద్యుత్ బోర్డులు అపహరణకు గురవడంతోపాటు నిత్యం మందుబాబులకు నిలయంగా మారిం ది. ఏ గదిలో చూసినా ఖాళీ మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి.

వినియోగంతోకి తీసుకురావాలి..

మినీ స్టేడియాన్ని వినియోగంలోకి తీసుకురావాలి. మండలంలో అనేక మంది క్రీడాకారులు ఉన్నారు. వారికి మైదానాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. అందుకోసం మినీ స్టేడియాన్ని వినియోగంలోకి తీసుకవస్తే క్రీడాకారులకు మేలు జరుగుతుంది.

– బొక్క దీక్షిత్‌రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్

రోడ్డు సౌకర్యం కల్పించాలి.

స్టేడియానికి వెళ్లడానికి కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేదు. వాచ్‌మన్ లేడు. దీంతో మందుబాబులకు అడ్డగా మారింది. అసాంఘీక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అధికారులు చొరవ తీసుకొని రోడ్డు వసతితో పాటు వాచ్‌మన్‌ను నియమించి స్టేడియాన్ని వినియోగంలోకి తీసుకరావాలి.

– జ్యోతి నర్సింహారెడ్డి, ఎంపీటీసీ కొత్తూరు

కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు ఓటమి ఖాయం

మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

కందుకూరు.మార్చి 28 : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థుల ఓటమి ఖాయమని బీఆర్ఎస్ నేత, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆ పార్టీల అభ్యర్థులను ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు రంజిత్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డిలు గతంలో మాజీ సీఎం కేసీఆర్ పుణ్యామా అంటూ ఎంపీలుగా ఎన్నికయ్యారని, అయితే వారు నేడు ఇతర పార్టీల్లోకి వెళ్లి పోటీ చేస్తున్నారని.. అలాంటివారిని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులకు బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారని వివరించారు. ఎంపీ ఎన్నికలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చాలెంజ్‌గా తీసుకొని మరోసారి చేవెళ్ల గడ్డమీద గులాబీజెండాను ఎగురవేయాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా జ్ఞానేశ్వర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేరని పేర్కొన్నారు . గెలుపే లక్ష్యంగా పని చేయడానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

15 నుంచి బిట్స్‌లో ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అంతర్జాతీయ సదస్సు

జవహర్‌నగర్, మార్చి 28: బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అంతర్జాతీయ సదస్సును ఏప్రిల్ 15, 16న నిర్వహిస్తున్నట్లు బిట్స్ ఫిలానీ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్యత్తు అంచనాలు, బోధన పద్ధతులు, నమూనాలు, ఆవిష్కరణ, ఇన్నోవే టివ్ లెర్నింగ్ సొల్యూషన్స్ వంటి అంశాలపై దేశంలోని వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు హాజరవుతారని అన్నారు. ఏప్రిల్ 15, 16న ఇంటిగ్రెటెడ్ లెర్నింగ్ అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు.

డ్రైనేజీ వేశారు..గోతులు పూడ్చడం మరిచారు

ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు .. ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

బడంగ్‌పేట, మార్చి28: డ్రైనేజీ వేసి.. తీసిన గోతులను పూడ్చడం మర్చిపోయారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్, నైన్‌హిల్స్ కాలనీలో రూ.5లక్షతో నూతన డ్రైనేజీ వేశారు. అయితే.. కాంట్రాక్టర్ ఎక్కడి గుంతలు అక్కడే వదిలేశారు. దీంతో ఆ రోడ్డు ఆధ్వానంగా మారి.. పిచ్చి మొక్కలు మొలవడంతో పాములు తిరుగుతున్నాయి . మ్యాన్‌హోల్స్ ఎత్తు పెంచడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రి సమయాల్లో నడవలేని పరిస్థితి నెల కొన్నది. ఇండ్లలోకి పాములువస్తున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాలనీలో పాములు తిరుగుతున్నాయి

గత ఆరు నెలల క్రితం నైన్‌హిల్స్ కాలనీ డ్రైనేజీ వేశారు. తీసిన గోతులను పూడ్చకుండా వదిలేశారు. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పిచ్చి మొక్కలు మొలవడంతో చెట్లపొదల మధ్య పాములు తిరుగుతూ ఇండ్లలోకి వస్తున్నాయి. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. ప్రమాదకరమైన విషసర్పాలు తిరుగుతున్నాయి. దీంతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. రాత్రి సమయాల్లో భయటకు రాలేని పరిస్థితి నెలకొన్నది.

– శ్రీను నాయక్, నైన్‌హిల్స్ కాలనీ

నైన్‌హిల్స్ కాలనీలో డ్రైనేజీ వేసి.. పూడ్చక పోవడంతో పిచ్చి మొక్కలతో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు

బస్తీలెవల్ యాక్షన్‌ప్లాన్‌లో అవగాహనర్యాలీ నిర్వహిస్తున్న శానిటేషన్ అధికారులు

వీధులను దుర్గంధం చేయవద్దు..

చంపాపేట, మార్చి28 : చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తూ వీధులను దుర్గంధం చేయొద్దని ఎన్‌రోల్‌మెంట్ విభాగం ఇంజినీర్ మానస అన్నారు. జనవాసాల మధ్య పరిసరాల పరిశుభ్రత కోసం జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం చేపడుతున్న బస్తీలెవల్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ సర్కిల్-4 శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో చంపాపేట బస్తీ దవాఖాన ముందు పరిసరాలను శుభ్రం చేసి.. కాంపౌండ్ వాల్ పక్కన మొక్కలు నాటి.. ముగ్గులువేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ నర్సింగరావు, శానిటేషన్ విభా గం ఫీల్డ్ అసిస్టెంట్స్ సురేశ్, శరత్, రిసోర్స్ పర్సన్ గోకుల్ సరోజ, సభ్యులు సరిత, స్వప్న, విజిత, బస్తీవాసులు ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కెరీర్ అవేర్నెస్

చిక్కడపల్లి, మార్చి 28 : బాగ్‌లింగంపల్లి లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో గురువారం లా కళాశాల, ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో లా విద్యార్థులకు కెరీర్ అవేర్నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూ ఢిల్లీకి చెందిన ఐసీఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ సీఎస్ రాజవోలు వెంకటరమణ, ఐసీఎస్ఐ హైదారాబాద్ చాప్టర్ చైర్మన్ సీఎస్ లక్ష్మీనారాయణ గుప్తా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు వారి న్యాయ అధ్యయనాలతోపాటు కంపెనీ సెక్రటరీ కోర్సును అభ్యసించే అవకాశం గురించి వివరించారు. కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ న్యాయ విద్యాను కలపడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ సృజన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యాసంస్థల కార్యదర్శి జి.వినోద్ పాల్గొన్నారు.

వైభవంగా ప్రసన్నాంజనేయ ఆలయ బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య , తదితరులు

ఆర్కేపురం, మార్చి 28 : ఆర్కేపురం డివిజన్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ 50వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం జరిగిన బ్రహ్మోత్సవాలకు మహా సంస్థాన పీఠాధిపతులు శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్‌నేత దేప భాస్కర్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేశ్, బండి మధుసూదన్‌రావు, శివ, బొడ్డుపల్లి మహేందర్, శేఖర్‌యాదవ్, దుర్గా ప్రసాద్, శ్రీధర్, బాలరాజు, సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

మోహన్‌నగర్ ప్రధాన రహదారిపై కూలిపోయిన డ్రైనేజీ మ్యాన్‌హోల్‌కు చేపడుతున్న మరమ్మతులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

ఎల్బీనగర్ , మార్చి 28 : డ్రైనేజీ సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కారం చూపాలని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. మోహన్‌నగర్ ప్రధాన మార్గంలో రోడ్డు మధ్యలో కూలిపోయిన డ్రైనేజీ మ్యాన్‌హోల్ మరమ్మతు ప నులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్య త ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు అరీఫ్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ.. దొంగ అరెస్ట్

మెహిదీపట్నం, మార్చి 28 : తాళాలు వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న ఓ పాత దొంగను హబీబ్‌నగర్ పోలీసులు గురువారం పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతడి వద్ద నుంచి 11 తులాల బంగారు ఆభరణాలు, 2,400 సౌదీ రియాల్, రూ.1,02, 500, ఫోన్,ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. గురువారం సాయంత్రం మెహిదీపట్నంలోని దక్షిణ, పశ్చిమ మండల డీసీపీ కార్యాలయంలో డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి,ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్, హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రాంబాబుతో కలిసి వివరాలను వెల్లడించారు.

మల్లేపల్లిలో నివసించే నసీర్‌అహ్మద్ ఇంట్లో ఈ నెల 24 తెల్లవారు జామున గుర్తుతెలియని దొంగ చొరబడి 16 తులాల బంగారు ఆభరణాలు, రూ.2.50లక్షల నగదు, 3,900 రియాల్, ఫోన్ ల్యాప్ టాప్‌ను ఎత్తుకెళ్లాడు. ఫిర్యాదు అందుకున్న హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, ఎస్ఐ సందీప్ సిబ్బందితో విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా దొంగను గుర్తించారు. మల్లేపల్లి అఫ్జల్ సాగర్ మాంగార్ బస్తీలో నివసించే షేక్ ఖలీల్ బ్యాండ్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు.

ఈనెల 24న తెల్లవారు జామున మల్లేపల్లి బడీ మసీద్ సమీపంలోని నజీర్ అహ్మద్ ఇంట్లోకి చొరబడి దొంగతనం చేశాడు. సీసీ ఫుటేజీల ఆధారంగా గురువారం ఉదయం షేక్ ఖలీల్‌ను హబీబ్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఇతడి వద్ద నుంచి 11 తులాల బంగారు ఆభరణాలు, 2,400 రియాల్, రూ.1,02,500, ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన పోలీసులను డీసీపీ అభినందించారు.

తొలగించిన మొబైల్ టాయిలెట్‌ను తిరిగి ఏర్పాటు చేయండి

పహాడీషరీఫ్,మార్చి 28 : ఆరోగ్య పరిరక్షణ కోసం అందరికి మరుగుదొడ్లు ఎంతో అవసరమని జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు షర్ఫోద్దీన్ పేర్కొన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట చౌరస్తా వద్ద ఓ స్వచ్ఛంద సంస్థ ప్రజల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన ముబైల్ టా యిలెట్‌ను మరో ప్రాంతానికి తరలించడంపై ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం పార్టీ ఉపాధ్యక్షుడు అంజద్ ఖాన్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. తొలగించిన మొబైల్ టాయిలెట్‌ను అదే స్థలంలో ఏర్పాటు చేయాలన్నారు.

జంట విగ్రహాలకు పుష్పాలంకరణ చేయాలి

హయత్‌నగర్, మార్చి 28 : హయత్‌నగర్ పట్టణ కేంద్రంలోని మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయ్ పూలే జంట విగ్రహాలకు ప్రభుత్వ పరంగా పుష్పాలంకరణ చేయాలని జంట విగ్రహాల కమిటీ చైర్మన్ రవీందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు పారంద స్వామి కోరారు. ఈ మేరకు గురువారం హయత్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

కాంగ్రెస్‌లోకి చేరిక..

ఎల్బీనగర్ , మార్చి 28 : ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి, పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ సమక్షంలో నందనవనం, వాంబే కాలనీ బీఆర్ఎస్ అధ్యక్షుడు దర్గా శ్రీను, వాంబే కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సంచి విష్ణు, జోసఫ్‌లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకుడు కృష్ణ, జనార్దన్, యాదయ్యకుర్మ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి..

కాచిగూడ,మార్చి 28: ప్రమాదవశాత్తు రైలు దిగుతుండగా ఓ యువతి జారిపడి తీవ్ర గాయాలతో చికిత్సపొందుతూ మృతి చెం దింది. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకా రం.. చందానగర్‌కుచెందిన రమేశ్ భార్య అనిత(28)ఈ నెల 26న కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-2లో ఎంఎంటీఎస్ రైలు దిగుతుండగా తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం ఆమె ఉస్మానియా దవాఖానకు తరలించగా.. చికిత్సపొందుతూ గురువారం మృతి చెందింది.

30 నుంచి ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు

శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన జీర్ణోద్ధరణ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయట్రస్టు చైర్మన్ మోహన్‌రెడ్డి , తదితరులు

మన్సూరాబాద్, మార్చి 28: మన్సూరాబాద్ డివిజన్, ఆదిత్యనగర్ కాలనీలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన జీర్ణోద్ధరణ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలను మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠమహోత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ దేవానాథ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రముఖ వైదిక ఆగమ శాస్త్ర పండితులు శ్రీమాన్ డాక్టర్ నమిలకొండ శ్రీధరాచార్యుల వైదిక నిర్వహణలో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన జీర్ణోద్ధరణ నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని మొదటి రోజు శనివారం ఉదయం ప్రతిష్టామూర్తులను గ్రామంలో ఊరేగింపు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ట్రస్టు చైర్‌పర్సన్ టి. సంతోషి కుమారి, సభ్యులు రవికుమార్, జీకే గుప్తా, నాగరాజు, నాథమునిరెడ్డి, సూర్యనారాయణ మూర్తి, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మూసారాంబాగ్ డివిజన్‌లో కేంద్ర బలగాలు, పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ గుంజె శ్రీనివాస్

మూసారాంబాగ్ డివిజన్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

మలక్‌పేట, మార్చి 28 : త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మలక్‌పేట పోలీసులు స్టేషన్ పరిధిలోని మూసారాంబాగ్ డివిజన్‌లోని పలు కాలనీల్లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్ పర్యవేక్షణలో కొనసాగిన ఈ కవాతు మలక్‌పేట పీఎస్ నుంచి గాంధీనగర్, కళ్యాణ్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, ఇందిరానగర్, సలీంనగర్, శ్రీపురం కాలనీ, బాలదానమ్మ బస్తీ, తదితర కాలనీల్లో కొనసాగింది. ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు శాం తి భద్రతలపై ప్రజలకు భరోసా కల్పించేందుకు ఈ కవాతు ను నిర్వహిస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ గుంజె శ్రీనివాస్, డీఐ ఆంజనేయులు, ఎస్ఐలు జయంత్, సురేశ్, నవీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లను ఆక్రమించిన పండ్ల వాహనాలను తొలగించాలి

చైతన్యపురి మెట్రో స్టేషన్ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా, కాలనీవాసులు

ఎల్బీనగర్ , మార్చి 28 : కాలనీవాసులకు ఇబ్బందిగా మారిన పండ్ల వాహనాలను తొలగించాలని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా డిమాండ్ చేశారు. చైతన్యపురి మెట్రో స్టేషన్ , సర్వీస్ రోడ్డు మొదలుకుని ప్రభాత్‌నగర్, సాయినగర్ ప్రాంతాల్లో రోడ్లను ఆక్రమించి పండ్ల వాహనాలను నిలుపడంతో పాటుగా కాలనీవాసులకు న్యూసెన్స్‌గా మారడంతో గురువారం ఆయన.. కాలనీవాసులతో కలిసి అక్కడ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండ్ల మార్కెట్ నుండి చైతన్యపురి బస్టాపు వరకు పండ్ల వాహనాలను జిగ్‌జాగ్‌గా పార్కింగ్ చేస్తూ స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నారని ఆరోపించారు. ప్రధానంగా గుట్కాలు నములుతూ రోడ్డుపైనే ఉమ్మి వేయడంతో పాటుగా బహిరంగ మూత్ర విసర్జన చేస్తుండటంతో ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ దారిలో మహిళలు, విద్యార్థులు నడవాలంటే కూడా కష్టంగా మారిందన్నారు. సంబంధిత అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వెంటనే రోడ్డును ఆక్రమిస్తూ వాహనాలు నిలుపుతున్న పండ్ల వ్యాపారులను ఇక్కడి నుండి తొలగించి.. స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుభాష్ చంద్రబోస్, రాజగోపాల్, బాలిరెడ్డి, నర్సింహారావు, గౌడ్, సురేందర్‌రెడ్డి, రమణారెడ్డి, రుద్రారపు శంకర్, వెంకట్‌రమణ, వినోద్ యాదవ్, మహేశ్ యాదవ్, అర్జున్ సింగ్, రామ్మోహన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

టీవీవీపీ ఆసుపత్రుల్లో 1 నుంచి సమ్మె

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ

టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరసింహ, తదితరులు

సుల్తాన్‌బజార్, మార్చి 28 : తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆసుపత్రులలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లలో పని చేస్తున్న సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అన్నారు. ఈ మేరకు గురువారం టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌ను ఆయన యూనియన్ సభ్యులతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక ఆసుపత్రులలో ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని నగరంలోని ఆసుపత్రులలో మూడు నెలలుగా వేతనాలు లేవని ఈ నెల 26వ తేదిన నుంచి దవాఖానాలలో రోజు ఒక గంట నిరసన తెలియజేస్తున్నామని, ఈ నెల 31వ తేది లోపు పూర్తి జీతాలు చెల్లించలేని పక్షంలో ఏప్రిల్ ఒకటి నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆయన కమిషనర్‌కు వివరించారు. జిల్లాలలోని ఆసుపత్రుల్లో కాంట్రాక్టర్లు కనీస వేతనం ఇవ్వడం లేదని టీవీవీపీ నుంచి ఇచ్చిన సర్కులర్‌ను సైతం అమలు చేయడం లేదని తక్కువ జీతాలు ఇస్తూ ఇదేంటని అడిగిన కార్మికులపై దాడులకు కాంట్రాక్టర్లు తెగబడుతున్నారని ఆయన అన్నారు. ఈ విషయమై టీవీవీపీ కమీషనర్ సానుకూలంగా స్పందిస్తూ జీతాల విషయమై హెల్త్ సెక్రటరీకి వివరిస్తానని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.సంతోషి, అంజమ్మ, తులసీ, తలారి క్రిష్ణ, సత్యనారాయణ, పద్మ, సత్తమ్మ, సంధ్య, నవీన్, బాలాజీ పాల్గొన్నారు.